ఉచితంగా విద్య, వైద్య అందించాలి

హిమాయత్ నగర్, జూన్ 15: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా విద్య, వైద్య సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. దేశంలోని రాబోయే తరం విద్యార్థులకు ఉచిత విద్య, వైద్యం అందిస్తే భారతదేశం ఎంతో ప్రగతి సాధిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు అనేక తాయిలాలు ప్రకటిస్తూ ఓట్లు దండుకుని అధికారాన్ని అనుభవిస్తున్నారనే తప్ప ప్రజలకు అత్యంత అవసరమైన వాటిని సమకూర్చడంలో పూర్తిగా విఫలం చెందుతున్నా యని ఆరో పించారు. కేంద్ర ప్రభుత్వం సుమారు ఏడాది క్రితం ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ కార్డులు తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు జారీ కాలేదని, మీసేవ కేంద్రాల్లో సైతం ఏ విధమైన సమాచారం అందలేదన్నారు.

అప్పుల ఊబిలో తెలంగాణ

అడ్డగుట్ట, జూన్ 15 : ఒకప్పుడు అన్ని రంగాల్లో వెనుకంజలో ఉన్న యూపీ, బీహార్ రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయని, సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోతుండడం ఆందోళనకరమైన పరిణామమని నేషనల్ కమిషన్ ఆఫ్ షెడ్యూల్ ట్రైబ్స్ మెంబర్ జాతు హుస్సేన్ నాయక్ అన్నారు. తెలంగాణ స్టేట్ యానాదిస్ (గిరిజన) వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్టుగూడ రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో యానాదుల ఆత్మగౌరవ సభ, జనరల్ బాడీ మీటింగ్ , ఫ్యామిలీ గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఐఏఎస్ అధికారి శ్రీధర్, అసోసియేషన్ చైర్మన్ ఆంజనేయులు, జాతీయ గిరిజన ఉద్యోగుల సం ఘం అధ్యక్షుడు పీవీ రమణలు హాజరయ్యా రు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ... సొంత ప్రయోజనాల కోసం కాకుం డా ప్రజల కోసం పనిచేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు. ప్రపంచమంతా ఎటువైపు వెళుతుందో మనం కూడా అటువైపే చూడాలని, ఇంగ్లీష్ విద్యలో రాణిస్తే ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చునని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని వ్యాపారంగంలో రాణిస్తూ మరో 10 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేస్థాయి కి ఎదగాలని ఆయన యువతకు సూచించారు. ఉచిత పథకాలకు స్వస్తి పలికి అందరికీ సమానంగా విద్య, వైద్యం అందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ స్టేట్ యానాదిస్ (గిరిజన) వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నవ్విపోదురుగాక.. మాకేటి...!

బల్దియా పనితీరుపై విమర్శలు

-రోడ్డుపక్కన డంపింగ్‌లతో జనం బేజారు

ప్రీ మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్ అంటూ హడావుడి చేసిన బల్దియా అధికారులు రెండురోజులకే చేతులెత్తేసిన వైనాన్ని ' ఎక్కడ చూసినా చెత్తాచెదారం' పేరుతో ఆదివారం నమస్తే తెలంగాణ కథనంలో ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై స్పందించి చెత్తను తొలగించాల్సిన జీహెచ్ఎంసీ సర్కిల్ -18 శానిటేషన్ విభాగం అధికారులు నిద్రమత్తులో ఉండడంతో పరిస్థితి మరింతగా క్షీణించింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని ఇబ్రహీంనగర్‌లో చెత్తాచెదారంతో రోడ్డులో సగ భాగం నింపేయగా ఆదివారం నిర్మాణ వ్యర్థాలను తీసుకువచ్చి అక్కడే పారబోయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శానిటేషన్ విభాగం అధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారుల సమన్వయ లోపంతోనే సమీపంలో సీసీ రోడ్డును తవ్వేసి వ్యర్థాలను తెచ్చి రోడ్డుపై వేస్తున్నారని వారు ఆరోపించారు. శానిటేషన్ విభాగం అధికారులు ' నవ్విపోదురు గాక మాకేటి సిగ్గు..' అన్న చందంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఎద్దేవా చేశారు. - బంజారాహిల్స్,జూన్ 15:

నేతాజీనగర్‌లో గోతులమయంగా మారిన రోడ్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెంకటేశ్వరకాలనీలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు

ఏ వీధి చూసినా..సమస్యలే..!

'శుభోదయం'లో మైలార్‌దేవ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు

ఇబ్బందులు పడుతున్న స్థానికులు

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 15: ప్రజలు సమస్యలతో సతమతమవుతుంటే ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం డివిజన్ పరిధిలో 'శుభోదయం మైలార్‌దేవ్‌పల్లి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీరామ్‌నగర్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీనగర్ బస్తీల్లో తిరిగి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ కాలనీల్లో ఎక్కడ చూసినా మురుగు నీరు రోడ్లమీద ప్రవహిస్తూ ప్రజలకు, రవాణా సౌకర్యానికి ఇబ్బందిగా మారిందన్నారు. అక్కడ ఉన్న మ్యాన్‌హోల్స్ నుండే కాకుండా నివాసాల మధ్య నుంచి కూడా మురుగు ప్రవహిస్తూ చాలా ఘోర పరిస్థితి నెలకొందన్నారు.

అంతేకాకుండా ఆ రహదారి గుండా కంచె లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఉండడంతో ప్రజలు మరింత భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాముయాదవ్, రాఘవేందర్‌యాదవ్, సోమ శ్రీనివాస్‌గుప్తా, రాజేష్‌యాదవ్, ఎడ్లకాడి సూర్యం, మైసిరెడ్డి, జి.రాజు, జగదీష్, వెంకటరమణ, చిరంజీవి, భూదేవి, అరుణరెడ్డి, సరిత, ఎగ్గె శ్రీకాంత్, అనిల్, మహేష్, అశోక్‌కుమార్, సందీప్‌గుప్తా, సునీల్, రాజు, క్రాంతి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్‌కు అప్పగించవద్దు

మణికొండ, జూన్ 15 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కొత్త సమస్యలను సృష్టిస్తుందన్ని మండిపడ్డారు. ఆదివారం గండిపేట మండల పరిధిలోని నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని ఆదివారం బీఓసీ మండల కార్యదర్శి బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లేష్ హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ ఏఐటీయూసీ అనేక పోరాటాలతో భవన నిర్మాణ కార్మికుల కోసం 1996లో తీసుకొచ్చిన సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్‌కు అప్పగిస్తే భవన నిర్మాణ కార్మికులకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. ఇందుకు నిరసనగా ఈ నెల 17న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించ నున్న ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యల్లో హాజరుకావాలన్నారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ సీనియర్ నాయకులు శంకరయ్య ఏఐటీయూసీ మండల కార్యదర్శి స్వామి, శ్రీకాంత్, శ్రీనివాస్, నరేష్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

నార్సింగిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు, నాయకులు

23న చలో రాజ్ భవన్ ముట్టడి

హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ధర్మేంద్ర

హిమాయత్ నగర్, జూన్ 15: ఆపరేషన్ కగార్‌ను ఆపాలని కోరుతూ ఈ నెల 23న జరిగే చలో రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి యువత అధిక సంఖ్యల్లో తరలి రావాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్రలు పిలుపు నిచ్చారు. ఆదివారం హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు, అమాయక గిరిజనులపై దాడులు జరిపి భయానక నరమేధాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని, ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యగా సృష్టించి కేంద్రం బూటకపు ఎన్‌కౌంటర్ చేస్తున్నదని విమర్శించారు. ఇటీవల జరిగిన హత్యలపై సుప్రీంకోర్టు న్యాయ మూర్తితో నిష్పక్షపాత విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యగా పరిగణించి చర్చలతో పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నెర్లకంటి శ్రీకాంత్, నేతలు వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, మహేందర్, శ్రీమాన్, కొండల్, ఎల్లంకి మహేష్, ఉపేంద్ర, సల్మాన్ బేగ్, శివ కుమార్, రాజేష్, మహమూద్, మాజీద్, మహేష్, మధు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై మరింత అవగాహన పెంచాలి

హిమాయత్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

హిమాయత్ నగర్, జూన్ 15: రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత వేణుగోపాల్ స్వామి అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్ లోని టీటీడీ ఆలయం నుంచి హిమాయత్ నగర్ వై జంక్షన్ వరకు సంవిధాన్ పాద యాత్ర నిర్వహించి వై జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ స్వామి మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడుకున్న ఒక పవిత్ర గ్రంథమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజు యాదవ్, నేషనల్ అంబేడ్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సబితారెడ్డి సమక్షంలో ..

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ జన్మదిన వేడకులను ఆదివారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిలు కేక్ కట్ చేసి రాముడు యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. - బండ్లగూడ, జూన్ 15

ఉచిత మెగా వైద్య శిబిరం

బంజారాహిల్స్ డివిజన్ ప్రేమ్‌నగర్ బస్తీలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవా సంఘం, జై జవాన్, జై కిసాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో, అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రిసెర్చ్ సెంటర్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బస్తీ ప్రజలకు ఆర్థోపెడిక్, స్త్రీల వైద్యనిపుణులు, చిన్న పిల్లల స్పెషలిస్టు వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత కె. భగవాన్ దాస్, క్యాంపు కోఆర్డినేటర్ నితిన్ సింగ్, పంచాయతీ కమిటీ సీనియర్ నాయకులు రాంచందర్, సుధీర్‌కుమార్, కె.ఆర్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. - ఖైరతాబాద్

సత్తా చాటిన రెజ్లర్లు

తెలంగాణ అమేచర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ యూ-15 బాయ్స్ ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్ స్టైల్, ఉమెన్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో రంగారెడ్డి జిల్లా మల్ల యోధులు సత్తా చాటారు. ఆదివారం నార్సింగిలో జరిగిన పోటీలలో రంగారెడ్డి జిల్లా కు చెందిన రెజ్లర్లు 3 బంగారు పతకాలు, 6 వెండి పతకాలు, 6 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ట్రెజర్, టీమ్ కోచ్ కొల్లూరు రాజ్ కుమార్ పహిల్వాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండు పైల్వాన్, సీనియర్ రెజ్లర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. - మణికొండ

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్,జూన్ 15: చెట్ల కొమ్మల తొలగింపు, మెయింటెనెన్స్ పనులను నిర్వహించేందుకు బంజారాహిల్స్ సబ్ డివిజన్ పరిదిలోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 సబ్ స్టేషన్ పరిధిలోని గౌరీశంకర్ కాలనీ, ఉదయ్‌నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలోని నాగార్జున నగర్, విజయా టవర్స్, సోనాబాయి టెంపుల్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కరెంట్ సరఫరా ఉండదు.

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 13 సబ్‌స్టేషన్ పరిధిలోని రోడ్డు నంబర్ 13, అమీదా బస్తీ, ఐఏఎస్ క్వార్టర్స్ , ఎన్‌బీ నగర్, శ్రీరాంనగర్ శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలోని నాగార్జుననగర్, పల్లవీ అపార్ట్‌మెంట్,బ్రిడ్జ్ స్కూల్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల దాకా కరెంట్ సరఫరా ఉండదని బంజారాహిల్స్ ఏడీఈ గోపి ఒక ప్రకటనలో తెలిపారు.

మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో..

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. బండ్లగూడ, మైలార్‌దేవ్‌పల్లి, పల్లెచెరువు, బీకే పురా, రాగేల్ గార్డెన్, శక్తి ఫీడర్ పరిధిలో ఉదయం 9.30 నుంచి 12.30 వరకు ఆయాషా కాలనీ, ఆలీనగర్, అహ్మద్‌నగర్, కింగ్స్ ఎవెన్యూ, యూసుఫ్ గుల్షన్ కాలనీ, హషామాబాద్ టవర్ గల్లీ, రాగెల్ గార్డెన్, గుమ్మడి కృష్ణ రెడ్డినగర్, సుభాన్ కాలనీఫేస్-1,2, వినాయక్‌నగర్, పల్లెచెరువు, అబ్దుల్లా కాలనీ, జహంగీరాబాద్, రహమత్ కాలనీ, లక్ష్మీగూడ, గ్రీన్‌విచ్ ఫీడర్లల్లో 2:30 నుంచి 5:30 వరకు క్రిస్టల్ టౌన్, రహమత్ కాలనీ, అబ్దుల్లా కాలనీ, మిలహా నగర్, జహంగీరాబాద్, లింక్ సిటీ, పటేల్‌నగర్, హరిజన బస్తీ, రాజీవ్ గాంధీనగర్, దస్తగిరినగర్ తదితర ప్రాంతాల్లో కోత ఉంటుందన్నారు. మరమ్మత్తుల కారణంగా కోత విధిస్తున్నామని విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

రేపు బస్తీ దవాఖానలో టీబీ హెచ్ఐవీ ఉచిత వైద్య శిబిరం

జూబ్లీహిల్స్, జూన్ 15: యూసుఫ్ గూడ బస్తీ దవాఖానలో ఈ నెల 17 న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్య అధికారులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో టీబీ, హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

మణికొండ, జూన్ 15 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం (5కే రన్), వన మహోత్సవ కార్యక్రమాన్ని నార్సింగి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గండిపేటలోని మెలుహ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి ప్రకాశ్‌గౌడ్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని వారు మొక్కలు నాటి అనంతరం ఐదు కిలోమీటర్ల పరుగు ను జెండా ఊపి ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి ప్రారంభించారు. అనంతరం 5కే రన్‌లో పాల్గొన్న ప్రతిభావంతులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ..వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి ఐదు కిలోమీటర్ల పరుగుతో పాటు ప్రజా అవసరాలను గుర్తించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు ఎప్పటికప్పుడు చర్చించి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ టి కృష్ణమోహన్‌రెడ్డి, డి. ఈ. నరేష్ కుమార్, ఏ ఈ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, మాజీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ, గండయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాపిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

గండిపేటలోని మెలుహ కళాశాలలోమొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదేవి తదితరులు

మొక్కలు నాటి సంరక్షించాలి

మైలార్‌దేవ్‌పలి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి, ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగి రవిలు అన్నారు. ఆదివారం మైలార్‌దేవ్‌పల్లిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడికే రాజు, బొమ్మ రాజ్‌సర్సింహ, రావుల భాస్కర్, నవారు మురళీధర్‌రెడ్డి, వల్లూరు శ్రీనివాస్, జి.శ్రావణ్‌కుమార్, ఎం.ప్రభాకర్, అడికే మహేందర్, బాల శ్రీనుయాదవ్, గూడూరు అంజి, శివశంకర్, పవన్, అడికే అభిలాష్, కొండల అంకిత్, శశికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై..

హిమాయత్ నగర్, జూన్ 15:ప్రేమ విఫలమై మనస్తాపానికి గురైన ఓ యువకుడు సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బికాస్ శెష్మాల్ (20) హిమాయత్ నగర్ వీధి నెంబర్ 14లో మిత్రులతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఉపాధి కోసం నగరానికి వచ్చిన యువకుడు ఇందిరా పార్క్ సమీపంలోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఓ యువతితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది.

కొంతకాలం పాటు ప్రేమను కొనసాగించిన సదరు యువతీ ప్రేమను నిరాకరించడంతో మనస్తాపం చెందిన యువకుడు వాట్సాప్ స్టేటస్ పెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బయటికి వెళ్లిన మిత్రులు తరుణ్ కుమార్, మోహన్ రూముకు వచ్చి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఉండటాన్ని గమనించి స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి రావాలి..

బొల్లారం,జూన్ 15: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మజీ మంత్రి కేటీఆర్ విచారణ నిమిత్తం సోమవారం ఏసీబీ వద్దకు వస్తుండడంతో.. ఆయనకు మద్దతుగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గం టలకు ఏసీబీ అధికారుల ముందు హాజరై తన వాదనలను వినిపించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని, నిర్విరామంగా ప్రజల తరపున పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్య వహరిస్తూ, వారి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా మరో మారు ఈ ఫార్ములా అంశంలో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన కారణంగా సోమవారం విచారణకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు మ ద్దతుగా కంటోన్మెంట్ నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారు లు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఉదయం 9 గంటల వరకు తెలంగాణభవన్‌కు చేరుకోవాలని వారు కోరారు.

పార్టీ పటిష్టతే లక్ష్యంగా ముందుకు సాగాలి..

చిక్కడపల్లి, జూన్ 15: పార్టీ పటిష్టతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ అన్నారు. పార్టీ కోసం ప్రతి నాయకుడు పనిచేయాలని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ , యువ నాయకుడు ముఠా జయసింహల ఆదేశాల మేరకు ఆదివారం రాంనగర్ లోని భారత రాష్ట్ర సమితి రాంనగర్ డివిజన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం గా పని చేయాలన్నారు. పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ముదిగొండ మురళి, గోక నవీన్, వివేక్, నీలాదేవి, తులసీ, విజయ్ కృష్ణ, జ్ఞానేశ్వర్ గౌడ్, శ్రీకాంత్, సందీప్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్

తక్కువ ధరకే .. కెమెరాలు ఇప్పిస్తానంటూ..

-స్నేహితులను నమ్మించి మోసాలు

-డీజే ఆపరేటర్ అరెస్ట్

-నిందితుడిపై 24కేసులు

ధనాల సూరజ్(ఫైల్)

బంజారాహిల్స్, జూన్ 15: తక్కువ ధరకే కెమెరాలు ఇప్పిస్తానంటూ స్నేహితులను నమ్మిస్తూ మోసాలకు పాల్పడుతున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కృష్ణానగర్‌కు చెందిన ధనాల సూరజ్(27) అనే యువకుడు ఫంక్షన్స్‌లో డీజే సౌండ్ ఆపరేటర్‌గా పనిచేస్తుంటాడు.దీంతో పాటు ఫొటోలు, వీడియోలు తీస్తుంటాడు. కొంతకాలంగా బెట్టింగ్‌లకు అలవాటు పడిన సూరజ్ తనకు ఈవెంట్స్ పరిచయం అయ్యే కెమెరామెన్స్‌తో మాటలు కలిపి స్నేహం చేస్తుంటాడు. అనంతరం వారివద్ద ఉన్న కెమెరాల స్థానంలో కొత్త కెమెరాలు కొనుక్కోవాలని, తనకు తెలిసిన స్నేహితుడు రూ.2 లక్షల కెమెరాను రూ.50వేలకే ఇచ్చాడంటూ నమ్మబలుకుతాడు. దీంతో తనకు కూడా కెమెరా ఇప్పించాలని క